بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ    نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ    وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

**Summary of Friday Sermon Hazrat Khalifatul Masih V 08.07.2022 (Telugu)**

# హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం గొప్ప ఖలీఫా హజ్రత్ అబూబక్ర్ సిద్దీఖ్ (రజి) కాలములో జరిగిన యమామ యుద్ధములో అనుచరుల గొప్ప త్యాగముల ప్రస్తావన

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ 08.07.2022 తేదీన - మస్జిద్ ముబారక్, ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

**అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లా షరీకలహు వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. అమ్మా బఅదు ఫఅవూజు బిల్లాహి మినష్షైతా నిర్రజీమ్- బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం - అల్ హమ్‌దు లిల్లాహి రబ్బిల్ ఆలమీన్ - అర్రహ్మా నిర్రహీం - మాలికి యౌమిద్దీన్- ఇయ్యాక నఅబుదు వ ఇయ్యాక నస్తయీన్ - ఇహ్‌దినస్సిరాతల్ ముస్తఖీమ- సిరాతల్లజీన అన్ అమ్‌త అలైహిం ఘైరిల్ మఘ్‌జూబి అలైహిం వలజ్జాల్లీన్. (ఆమీన్)**

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హజ్రత్ అబూబకర్ (రజి) కాలములో తిరుగుబాటుదారులైన మార్గభ్రష్టులకు వ్యతిరేకంగా జరిగిన యుద్ధముల ప్రస్తావనలో భాగంగా (11) పదకొండవ యుద్ధము గురించి హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లు తెలిపిరి.

వారు (రజి) ఒక పతాకము హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యాహ్ (రజి)కు అందిస్తు ఇట్లు ఆదేశించిరి. నువ్వు అస్వద్ అన్సీతో యుద్ధము చేయుము, అబ్నాకు సహకరించుము. అబ్నాతో ఖైస్ బిన్ మక్షూహ్, ఇతర యెమెన్ వాస్తవ్యులు యుద్ధము చేస్తుండిరి. ఇక్కడ పని ముగించుకున్న అనంతరం కందా తెగతో యుద్ధము చేయుటకు హజర్‌మౌత్ చేరుకొనుము. హజ్రత్ ముహాజిర్ బిన్ ఉమయ్యాహ్ (రజి) హజ్రత్ ఉమ్మె సల్మా (రజి) సోదరులు. తబూక్ యుద్ధములో పాల్గొనని కోపమును దూరము చేయుటకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారిని కందాకు పాలకునిగా నియమించిరి. కాని వారు అనారోగ్యమునకు గురైనందున అక్కడికి చేరుకోలేక పోయారు. కావున నా పనులు కూడ నువ్వే చేయమని వారు జియాద్ రజియల్లాహు తఆలా అన్‌హుకు వ్రాసిరి. తర్వాత హజ్రత్ అబూబక్ర్ (రజి) వారిని నజ్రాన్ నుండి యెమెన్ చివరి సరిహద్దుల వరకు పాలకునిగా నియమించి యుద్ధము చేయమని ఆదేశించిరి.

బుఖారి కథనము మేరకు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంనకు ముందుగానే స్వప్నములో ఇట్లు చూపబడెను. ఇద్దరు బూటకపు ప్రవక్తుత్వ దావాదారులు (సన్ఆ నివాసి అస్వద్ అన్సీ, యమామా నివాసి ముసైలమ కజ్జాబ్) బహిర్గతమగుదురు.

దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఇస్లాం వైపు ఆహ్వానిస్తు ఈరాన్ చక్రవర్తి కిస్రాకు లేఖ వ్రాసిరి. అప్పుడతడు తీవ్ర ఆగ్రహానికి లోనై ఈ వ్యక్తి (దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం) తల

తీసుకొని నా ముందు పెట్టవలెనని తమ క్రింద వున్న యెమెన్ పాలకుడైన బాజాన్‌ను ఆదేశించెను. అతడు ఇద్దరు వ్యక్తులను వారి సల్లం వైపు పంపెను. కాని వారు (సల్లం) ఇట్లు సమాధానమిచ్చిరి. మీ చక్రవర్తిని అతని కుమారుడు షేరువియ హతమార్చెనని, అతని బదులు తానే స్వయంగా చక్రవర్తిగా ఆసీనుడైనాడని అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. ఇంకా బాజాన్‌ను కూడ ఇస్లాం వైపు ఆహ్వానిస్తు ఇట్లు సందేశమందించిరి. అతడు ఇస్లాం స్వీకరించినచో అతడు ఇలాగే యెమెన్‌కు పాలకునిగా కొనసాగును. ఇది విని ఆ ఇద్దరు తిరిగి వెళ్లిపోయిరి. బాజాన్‌కు జరిగినదంతయు తెలిపిరి. ఇంతలో నిజంగానే ఇలా జరిగిందని బాజాన్‌కు సమాచారము అందినది. ఈ విషయము పూర్తి అయినట్లు చూసినప్పుడు బాజాన్ ఇస్లాం వైపు ఆహ్వానాన్ని స్వీకరించెను. కావున వారు (సల్లం) అతణ్ణి యెమెన్‌కు పాలకునిగా కొనసాగించిరి.

బాజాన్ మృతి చెందిన తర్వాత దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తమ నాయకులను యెమెన్‌లోని వివిధ ప్రాంతాలకు పాలకులుగా నియమించిరి. యెమెన్‌లోని దక్షిణ ప్రాంతములో నివాసముండే మాంత్రికుడు అస్వద్ మంత్రము, సాహిత్యపరమైన సంభాషణతో అతిత్వరలోనే ప్రజల దృష్టిని తన వైపు ఆకర్షించెను. దానికి తోడు ప్రవక్తుత్వ ప్రకటన కూడ చేసెను. కనుక అమాయకులు, మూర్ఖులైన ప్రజలు పెద్ద సంఖ్యలో అతని చుట్టు గుమికూడిరి. యెమెన్ కేవలం యెమెన్ ప్రజలదని అతడు నినాదాలు చేసెను. జాతీయతకు సంబంధంచిన ఈ నినాదముతో యెమెన్ పౌరులు చాలా ప్రభావితమైరి. హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా ఇట్లు వివరించిరి. ఈ నినాదం చాలా ప్రాచీనమైనది. నేడు కూడ ఇదే ఉపయోగపడుతుంది, ప్రపంచములో ప్రబలుతున్న అశాంతికి మూల కారణం ఇదే.

బాధాకరమైన ఈ వార్తలు మదీనాకు చేరుకున్నప్పుడు మౌతా యుద్ధములోని అమరుల ప్రతీకారము, ఉత్తర దక్షిణము వైపు నుండి జరుగుతున్న దాడులను నివారించుటకు హజ్రత్ ఉసామా బిన్ జైద్ రజియల్లాహు అన్‌హు సైన్య సన్నాహాలలో వారు సల్లం నిమగ్నమైవుండిరి. వారు సల్లం యెమెన్ నాయకుల పేరున ఇట్లు సందేశము పంపిరి. మీరు తమ వంతుగా అస్వద్‌ను ఎదురించండి, ఉసామా (రజి) సైన్యము విజయముతో తిరిగి రాగానే, అది యెమెన్ వైపు పంపబడును.

ఇంతలోనే హజర్‌మౌత్, యెమెన్ ముస్లిములు అస్వద్ అన్సీతో యుద్ధము చేయాలనే ఆదేశముతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరము అందినది. కావున ఈ ఉద్దేశము కొరకు ముఆజ్ బిన్ జబల్ (రజి) సిద్ధమైరి. తద్వారా ముస్లిములకు ధైర్యము వచ్చినది. జిష్‌నిస్ (అనగా జుషైస్) వేలమీ ఇట్లు తెలిపిరి. వబర్ బిన్ యుహన్నిస్ (రజి) దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఉత్తరము తీసుకొని మా వద్దకు వచ్చిరి. మీరు తమ ధర్మమును పాటించండి, యుద్ధము లేదా ఏదో కారణముతో అస్వద్‌కు వ్యతిరేకంగా యుద్ధము చేయుము, ఇప్పటికి తమ ధర్మముపై స్థిరంగా వుంటూ ధర్మమునకు సహకరిస్తున్న వారికి కూడ ఈ సందేశము పంపగలరని అందులో ఆదేశముండెను. దానిని మేము పాటించాము.

కాని అస్వద్‌ను ఓడించుట చాలా కష్టమని మేము భావించితిమి.

జిష్‌నిస్ వేలమీ ఇట్లు తెలిపిరి. ఇంతలో మాకొక విషయము అనగా అస్వద్ మరియు అమర్ బిన్ మాది కర్‌బ్ మేనల్లుడు ఖైస్ బిన్ అబ్దె యఘూస్ బిన్ మక్ష్పూహ్ మధ్య ఏవో మనస్పర్థలు ఏర్పాడ్డాయని తెలిసినది. ఖైస్‌కు తన ప్రాణ భయమున్నదని మేము అతణ్ణి ఇస్లాం వైపు ఆహ్వానిస్తు హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం సందేశము అందించాము. మేము ఆకాశము నుండి దిగినట్లు అతడు భావించెను. కావున అతడు తక్షణమే మా మాట ఒప్పుకొనెను. ఇలాగే ఇతర ప్రజలతో కూడ మేము ఉత్తర ప్రత్యుత్తరము నెరిపినాము. ఇలా వివిధ తెగల నాయకులు కూడ అస్వద్‌కు విరుద్ధంగా ఎదురుదాడికి సిద్ధమైరి. అస్వద్ సమస్య గురించి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం నజ్రాన్ వాసులందరికి వ్రాసిరి. కావున వారందరు వారి (సల్లం) పిలుపును అంగీకరించిరి. ఈ సమాచారము అస్వద్‌కు తెలిసినప్పుడు అతనికి తన వినాశనము గురించి అర్థమయ్యెను.

జిష్‌నిస్ వేలమీకి మరో ఉపాయము వచ్చినది. అనగా వారు అస్వద్ భార్య ఆజాద్ వద్దకు వెళ్లి అస్వద్ చేతుల మీదుగా ఆమె మొదటి భర్త హజ్రత్ షెహెర్ బిన్ బాజాన్ (రజి) అమరత్వము, అతని వంశ ఇతర ప్రజల హత్య, వంశమునకు కలిగిన అవమానము, హింసలను ఆమెకు గుర్తు చేయించి, అస్వద్‌కు వ్యతిరేకంగా తమకు సహకరించవలెనని కోరిరి. ఆమె చాలా సంతోషముతో సిద్ధమైరి. చివరికి ఒక ప్రణాళిక, ఆజాద్ సహాయముతో అస్వద్ కోటలోకి ఒక రోజు రాత్రి పూట ప్రవేశించి అతణ్ణి హతమార్చిరి. ఈ విధంగా ఈ కుట్ర మూడు నెలల వరకు మరొక కథనము ప్రకారము నాలుగు నెలల వరకు కొనసాగిన తర్వాత చల్లబడి పోయెను.

అనంతరం సన్‌ఆలో గతము మాదిరిగా ముస్లిముల ప్రభుత్వము ఏర్పడినది. కాని యెమెన్‌లో మరొక్కసారి తిరుగుబాటు తలెత్తినది. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మరణ వార్త వ్యాపించగానే చక్కబడుతున్న పరిస్థితులు మరొక్కసారి క్షీణించినవి. సమర్థుడు, ధైర్యశాలి అయిన ఖైస్ బిన్ అబ్దె యఘూస్ జాతీయ భావజాలముతో నిండివున్నందున మరొక్కసారి ఇస్లాం విశ్వసనీయతను విడిచిపెట్టెను. యెమెన్‌లో పారసీకుల అధికారము అతనికి ఎల్లప్పుడు బాధ కలిగిస్తుండెను. అది అంతమైన తర్వాత అబ్నా సంతోషము, వారి సామూహిక, ఆర్థిక ఆధిక్యతను నాశనం చేయాలని అతడు ఆశించేవాడు. అతడు ఇంతకు ముందే ఒక విజయవంతమైన సైన్యాధ్యక్షుడిగా వుండెను. అతడు అస్వద్ సైనికాధికారులతో రహస్యంగా ఒప్పందము కుదుర్చుకొనెను. అబ్నాను దేశము నుండి బహిష్కరించాలని ప్రణాళిక రచించెను. ఫిరోజ్, దాజ్వియతో అతడు వైరము పెంచుకొనెను. దాజ్వియను కుట్రపన్ని హమతమార్చెను. కాని ఫిరోజ్ తృటిలో తప్పించుకొనిరి. ఫిరోజ్ తన గురించి అబ్నా విశ్వాసపాత్ర గురించి హజ్రత్ అబూబక్‌ర్ (రజి)కు తెలిపి మేము ఇస్లాం కొరకు ప్రతి త్యాగము చేయుటకు సిద్ధముగా వున్నాము, మాకు సహకరించగలరని మనవి చేసెను.

హ(జత్ అబూబక్ర్ (రజి) సిద్ధము చేసిన పదకొండు సైన్యములలో అన్నిటికంటే చివరలో వారి (రజి) సైన్యము పవిత్ర మదీనా నుండి యెమెన్‌కు బయలు దేరెను. మార్గమధ్యలో వివిధ తెగల ప్రజలు వారితో కలిసిరి. కావున చాలా పెద్ద స్యైము ముందుకు కొనసాగినది.

ద్వితీయ ఖుత్బా కంటే ముందు హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా అమర్ బిన్ మాది కర్బ్, ఖైస్ బిన్ మక్షూహ్‌ను బంధించి, హ(జత్ అబూబక్ర్ (రజి) వద్ద ప్రవేశపెట్టుట, వారితో జరిగిన ప్రశ్నోత్తరాలు, క్షమించి వదిలి వేయుట, వారిని వారి తెగలకు అప్పగించుట, వారిని విడుదల చేసినందున భవిష్యత్తులో కలిగిన గొప్ప ఫలితములను ప్రస్తావించిరి.

**అల్ హందులిల్లాహి నహ్‌మదుహు వనస్తఈనుహు వనస్తఘ్‌ఫిరుహు వ నూమిను బిహి వ నతవక్కలు అలైహి వ నవూజు బిల్లాహి మిన్ షురూరి అన్‌ఫుసినా వ మిన్ సయ్యిఆతి ఆమాలినా మ౦య్యహ్‌దిహిల్లాహు ఫలా ముజిల్లలహు వమ౦య్యుజ్‌లిల్‌హు ఫలా హాదియలహు వనష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహు వనష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్‌దుహు వ రసూలుహు. ఇబాదల్లాహి రహిమకుముల్లాహి ఇన్నల్లాహ యఅమురు బిల్ అద్‌లి వల్ ఇహ్‌సాని వ ఇయితా ఇజిల్ ఖుర్బా వ యన్‌హా అనిల్ ఫహ్‌షాఇ వల్ మున్‌కరి వల్ బఘిఇ యఇజుకుం లఅల్లకుం తజక్కరూన్. ఉజ్‌కురుల్లాహ యజ్‌కురుకుం వద్‌వూహు యస్తజిబ్‌లకుం వలజిక్‌రుల్లాహి అక్బర్.**

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

| From, | To, |
|---|---|
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |
| ............................................ | ............................................ |